ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

మహాశాంతి ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాలు మరియు ఎన్డీఏ ప్రభుత్వ విజయోత్సవ సభలో పాల్గొననున్న మంత్రి

కేంద్రంలో 12 ఏళ్లు, ఏపీలో 2 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వాల విజయోత్సవ సభకు హాజరుకానున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:- రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, జూన్ 24 మరియు 25 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ పర్యటనలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు రాజకీయ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు పేర్కొంది. జూన్ 24 (బుధవారం) నాడు నిర్వహించబడనున్న మహాశాంతి ప్రతిష్ఠ మరియు కుంభాభిషేక మహోత్సవాల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ దివ్య మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగనుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. ధార్మిక, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొంది. అనంతరం జూన్ 25 (గురువారం) ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని సిఎన్ఆర్ (జనీదీ) కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 12 ఏళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో 2 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వాల విజయోత్సవ సభ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ఈ సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలు మరియు భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వివరించనున్నట్లు కార్యాలయం తెలిపింది. దేశ అభివృద్ధి, రాష్ట్ర పురోగతి మరియు ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని ఈ సభలో ప్రస్తావించనున్నట్లు పేర్కొంది. ఈ రెండు రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక సేవ, ప్రజా సేవ మరియు అభివృద్ధి సంకల్పంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ల దోపిడీపై చర్యలు తీసుకోండి

కలెక్టర్ కు విన్నవించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ ప్లే, ప్రీ స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు దోపిడీపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ్ కుమార్ గౌడ్ సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేశవ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో వెలసిన ప్రైవేట్ కార్పొరేట్ ప్లే స్కూల్, ప్రీ స్కూల్ లు (నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయన్నారు. సామాన్య మధ్యతరగతి వెనుకబడిన తరగతుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని పాల్పడుతున్నారని తెలియజేశారు. చిన్నపిల్లల చదువులకే ఇలాంటి నియంత్రం లేకుండా వేలాది రూపాయలు డొనేషన్లు, అడ్మిషన్ ఫీజులు, స్పెషల్ యాక్టివిటీ ఫీజుల పేరుతో ముక్క పిండి వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణీత ఫీజుల జీవోలను ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. యాజమాన్యాలు తామే నిర్దేశించిన నిర్దిష్ట దుకాణాల్లో లేదా స్కూల్ ప్రాంగణంలోనే ఎక్కువ ఓ ధరలకు పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టులు, యూనిఫాంలు కొనాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయని, బయట మార్కెట్ ధర కంటే ఇవి మూడు నాలుగు రెట్లు అధికంగా ఉంటున్నాయన్నారు. తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ వారు కట్టిన పూర్తి ఫీజు మొత్తానికి సరైన అధికారిక రసీదులు ఇవ్వడం లేదన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి తక్షణమే విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ప్లే, ప్రీ స్కూల్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజులు మొత్తం బోర్డు నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని బీసీ విద్యార్థి సంఘం తరఫున కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి

సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసంపై..

ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జేఎన్‌టీయూఏ) ఆధ్వర్యంలో, పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న "కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అభ్యాసం: అల్గారిథమ్స్, అనువర్తనాలు మరియు ప్రాయోగిక శిక్షణ" అనే అంశంపై ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఎన్‌టీయూఏ ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు మాట్లాడుతూ.. నేటి విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. అలాగే, అధ్యాపకులు పరిశోధన, ఆవిష్కరణలు, డేటా ఆధారిత బోధన పద్ధతులపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెషీన్ లెర్నింగ్, డేటా ప్రీప్రాసెసింగ్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, పరిశ్రమలలో కృత్రిమ మేధస్సు అనువర్తనాలు వంటి అంశాలపై నిపుణులు సిద్ధాంతపరమైన, ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూఏ అనుబంధ, స్వయంప్రతిపత్తి కళాశాలల నుండి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, సహ-కన్వీనర్లు డా. ఎం. మల్లికార్జున రావు, డా. సి. మంజునాథ్, కార్యక్రమ సమన్వయకర్త డా. సి. వీణతో పాటు అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ ఆధ్వర్యంలో సంస్థ విద్యా, సాంకేతిక రంగాలలో నూతన ప్రమాణాలను

నెలకొల్పుతూ, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి లక్ష విరాళం

బసవతారకం సేవా యజ్ఞానికి గౌస్ మోద్దిన్ ఆర్థిక సహాయం

ఎన్‌బీకే ఫ్యాన్స్ సేవా స్ఫూర్తికి బాలకృష్ణ ప్రశంసలు

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ 25 సంవత్సరాల సేవలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మించబోయే నూతన ఆసుపత్రి నిర్మాణానికి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎన్‌బీకే ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు గౌస్ మొద్దీన్ గారు రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని హిందూపురం ఎమ్మెల్యే మరియు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ గారికి స్వయంగా అందించారు.ఈ సందర్భంగా బాలకృష్ణ గారు మాట్లాడుతూ, అభిమానులు సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి అండగా నిలవడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఫ్యాన్స్ అసోసియేషన్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అభిమానుల్లో సేవా స్ఫూర్తిని మరింత పెంపొందించేలా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

గార్లదిన్నె మండలంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది

ఎల్‌నినోపై రైతులకు అవగాహన..

గార్లదిన్నె,జూన్22.అక్షర టైమ్స్:- రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బూదేడు, యర్రగుంట్ల, కమలాపురం రైతు సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ రైతులకు ఎల్‌నినో ప్రభావం, పీఎండీఎస్ విధానంపై

అవగాహన కల్పించారు. వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వరికి బదులుగా చిరుధాన్యాలు, అపరాలు సాగు చేయాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వినియోగంతో పాటు ఫారం పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌లో నమోదు చేసుకుని వ్యవసాయ సేవలు పొందాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో పశువైద్యాధికారి అంజనేయులు నాయక్, ఏఈఓ హరి, వీహెచ్ఏ శిరీష, నరేంద్ర, వీఏఏ అనూష, ఎంపీఈఓ ప్రభావతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మానస తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె మండలంలో ఎల్‌నినోపై రైతులకు అవగాహన: ఏఓ

పామిడి/గార్లదిన్నె,జూన్22.అక్షర టైమ్స్:- గార్లదిన్నె మండలంలో రైతన్న-మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం బూదేడు, యర్రగుంట్ల, కమలాపురం గ్రామాల రైతులకు రైతుసేవాకేంద్రాల్లో మండల వ్యవసాయశాఖ అధికారి సోమశేఖర్ ఎల్‌నినో ప్రభావం, పీఎండీఎస్ విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున దీర్ఘకాల పంట వరికి బదులుగా అలసంద, పెసులు పప్పుసెనగ, మినుములు లాంటి చిరుధాన్యాల పంటలను సాగు చేయాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వినియోగంతో పాటు ఫారం పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్‌లో నమోదు చేసుకుని వ్యవసాయ సేవలు పొంది అధిక దిగుబడితో లాభాలు పొందాలని రైతులకు సూచించారు.ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి అంజనేయులు నాయక్, ఏఈఓ హరి, వీహెచ్ఏ శిరీష, నరేంద్ర, వీఏఏ అనూష, ఎంపీఈఓ ప్రభావతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మానస, తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లు ప్రారంభమైనా 'విద్యాకానుక' ఇవ్వరా?

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతగాని దద్దమ్మ

కూటమి పాలనలో అస్తవ్యస్తంగా విద్యారంగం

ప్రభుత్వ పాఠశాలల్లో అటకెక్కిన నాడు--నేడు పనులు

కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ముకాస్తున్న నారా లోకేష్

వైఎస్ఆర్‌సీపీ యువజన, విద్యార్థి విభాగం నేతల ధ్వజం

అనంతపురంలో అర్ధనగ్న ప్రదర్శన..కలెక్టరేట్ ఎదుట ఆందోళన

విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- రాష్ట్రంలో స్కూళ్లు ప్రారంభమైనా విద్యార్థులకు 'విద్యాకానుక' కిట్లు అందించలేరా? అని వైఎస్ఆర్‌సీపీ యువజన, విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు. చేతగాని దద్దమ్మ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. పేద విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ముందుగా నగరంలోని సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆ తర్వాత కలెక్టరేట్ వద్ద బైఠాయించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జేసీ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ చేతగాని దద్దమ్మ విద్యాశాఖ మంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో ఈ రోజు అర్థమవుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఏటా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు విద్యాకానుక కిట్ల రూపంలో నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, సాక్స్, బెల్ట్‌లు, వర్క్‌బుక్స్, నిఘంటువులు అందేవని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది స్కూళ్లు ప్రారంభమై పది రోజులైనా విద్యాకానుక అందించలేకపోయారన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఆలోచనతో అమ్మ ఒడి పథకం తీసుకొచ్చి ప్రతి ఏటా క్రమంగా తప్పకుండా తల్లిదండ్రుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి.. తొలి ఏడాది పథకాన్ని అమలు చేయలేదన్నారు. పైగా ఎన్నికల సమయంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.15 వేలు ఇస్తామని చెప్పి..ఇప్పుడు మాత్రం రూ.2 వేలు కోత పెడుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాడు-నేడు కింద అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. కానీ రెండేళ్లుగా స్కూళ్లలో అభివృద్ధి పనులు ఆగిపోయాయని అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా కార్పొరేట్ స్కూళ్లకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తారని, ఇప్పుడు కూడా అదే జరుగుతోందని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తే మూలన కూర్చున్న ముసలావిడ కూడా బటన్ నొక్కుతుందని అవహేళన చేసిన చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం ఎందుకు బటన్ నొక్కలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ అన్ని శాఖలో వేలుపెడుతూ తన శాఖను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఫలితంగా విద్యాశాఖలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. ప్రశ్నించడానికే పార్టీ పెట్టానని చెప్పుకున్న పవన్ కళ్యాణ్.. డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండాపోతోందన్నారు. ప్యాకేజీ మాయలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యాశాఖను పట్టించుకోని నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కనీస విద్యా సామగ్రి కూడా అందించలేని ప్రభుత్వం విద్యా సంస్కరణల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యా కానుక, నాడు--నేడు, ఇంగ్లీష్ మీడియం, ఐబీ విధానం, డిజిటల్ విద్య వంటి సంస్కరణల ద్వారా ప్రభుత్వ విద్యకు

దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్యక్రమాలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, సామాన్య ప్రజల సమస్యలపై స్పందిస్తానని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్య, ఉపాధి, యువత అభివృద్ధి గురించి గొప్పలు చెప్పిన పవన్ కళ్యాణ్, నేడు ప్రభుత్వ విద్య నిర్వీర్యమవుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తక్షణమే విద్యా సామగ్రి పంపిణీ చేయడంతో పాటు ట్యాబ్‌ల పంపిణీని తిరిగి ప్రారంభించాలన్నారు. ఐబీ సిలబస్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించాలని, అసంపూర్తిగా ఉన్న నాడు--నేడు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడటంలో విఫలమవుతున్న కూటమి ప్రభుత్వ వైఖరిని వైఎస్సార్సీపీ యువజన, విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండిస్తోందని, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు దాదాఖలందర్, లోకనాథ్‌రెడ్డి, సూరి, మణికంఠ, అమర్నాథ్‌రెడ్డి, తలారి వినీత్, ఉదయ్, మైను, మసూద్, ప్రసాద్, హర్ష, రోహిత్, సుబ్బారావు, హరి, ఖాదర్, అబ్బాస్, ఓబుళేసు, రాంభూపాల్, కోడూరు రాము, ఆర్య, హిద్దు, మోహన్ నాయక్, ఆకాష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఇండ్ల విజయ్, నవీన్ రెడ్డి, సుధీర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అశోక్, నిశాంత్ రెడ్డి, సాయి నితిన్ నియోజకవర్గ అధ్యక్షులు కైలాష్, రేవంత్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, హరీష్, సుందర్, చరణ్, గౌతమ్, బాబా ఇమ్రాన్, బబ్లు, అక్షయ్, రఫీ, రాహుల్ రెడ్డి, సాయి యాదవ్, తేజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ & సహకార శాఖ ఉత్తర్వులు

రాయదుర్గం,జూన్22.అక్షర టైమ్స్:- రాయదుర్గం కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ కు ముగ్గురు సభ్యులతో కూడిన కొత్త నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-ఛార్జ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. వీరి పదవీకాలం ఛార్జ్ తీసుకున్న తేదీ నుండి 22.07.2026 వరకు లేదా కొత్తగా ఎన్నికలు జరిగి పాలకవర్గం బాధ్యతలు స్వీకరించే వరకు (ఏది ముందైతే అది) ఉంటుంది. అంతకుముందు ఉన్న పర్సన్-ఇన్-ఛార్జ్ కమిటీ కాలాన్ని 7 దఫాలుగా 23.01.2023 నుండి 22.01.2026 వరకు మరియు 23.01.2026 నుండి కొత్త కమిటీ ఛార్జ్ తీసుకునే వరకు పొడిగిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.కొత్త నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-ఛార్జ్ కమిటీ సభ్యుల వివరాలు:క్రమ సంఖ్యసభ్యుల పేరుప్రతిపాదిత హోదా1. పి. శివ ప్రసాద్ చైర్మన్, సభ్యులు 2.శెట్టి కృష్ణ మూర్తి3, ఏ సతీష్ .

పామిడి 3వ వార్డులో ఓటర్ జాబితా సవరణ నమోదు కార్యక్రమం

పామిడి,జూన్ 22.అక్షర టైమ్స్:- స్థానిక పట్టణంలోని 3వవార్డుకు చెందిన వీకే ఆదినారాయణరెడ్డి కాలనీలో సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితాలో సవరణలు కొత్త ఓటర్ల

నమోదును చేపట్టారు. అవార్డు వైసిపి ఇంచార్జ్ రజాక్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో 233 బూత్ లో ప్రత్యేక పరిశీలన ఓటరు జాబితా సవరణలపై పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా బీఎల్ఓను అడిగి ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపులలో కొత్త దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హులైన వారికి ఓటు హక్కు అవకాశం కల్పిస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఓటర్ జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు.ఏలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో బిఎల్ ఓ ప్రమీల, లాల్ బాషా , స్టూడెంట్ యూనియన్ వింగ్ అధ్యక్షుడు అక్బర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

నిజాంవలి కాలనీలో ఇంటింటి ప్రచారం

ఓటర్లకు అవగాహన కల్పించిన తెదేపా నాయకులు

కదిరి,జూన్22.అక్షర టైమ్స్:– ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని తెదేపా నాయకులు పిలుపునిచ్చారు. ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులతో కలిసి నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటర్ల నుంచి వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్యూమరేషన్ ఫారాలపై పూర్తి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా పూర్తి చేసి బీఎల్ఓలకు తిరిగి అందించాలని సూచించారు. ఫారంలో ఓటరు పూర్తి వివరాలు నమోదు చేసి ఫోటో జతచేసి సమర్పిస్తే, వాటిని ఆన్లైన్లో ఓటరు కార్డు వివరాలతో అనుసంధానం చేస్తారని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుమహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీట్ల రవణమ్మ, సీనియర్నాయకులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేందుకు చేపడుతున్న ఈ ప్రక్రియకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గతంలో 2002లో కూడా ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టిందని, ప్రస్తుతం కూడా ఓటరు వివరాల ఖచ్చితత్వం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి హరి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొని నిజాంవలి కాలనీ ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

రూ.10,700 కోట్ల పెండింగ్ నిధులతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం : ఏఐఎస్ఎఫ్ నిరసన

కదిరి,జూన్22.అక్షర టైమ్స్:– రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ సర్కిల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు కలిపి సుమారు రూ.10,700 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. గత, ప్రస్తుత విద్యా సంవత్సరాలకు సంబంధించి 9 క్వార్టర్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా రూ.2,200 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు విద్యార్థులకు అందకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో విద్యార్థుల చదువులు కొనసాగించడం కష్టంగా మారుతోందన్నారు. 2026-27 బడ్జెట్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కేటాయించిన నిధులు విద్యార్థుల అవసరాలకు సరిపోవని, ప్రతి ఏడాది కనీసం రూ.3,900 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌లో రూ.1,200 కోట్లు కేటాయించామని చెప్పి కేవలం రూ.630 కోట్లు మాత్రమే విడుదల చేయడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో అమలైన వసతి దీవెన పథకం ద్వారా ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు రూ.20 వేలు అందించేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ పథకాల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 11 లక్షల మంది ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా పెండింగ్ నిధులన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బద్రి గణేష్, విజయ్ సాయి, సునీల్, అర్జున్, చరణ్, గురు సాగర్, సిద్ధార్థ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజ జీయర్ స్వామి నేడు ఆలయానికి రాక

సర్వ సుందరంగా తయారైన చెన్నకేశవ స్వామి ఆలయం

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:– పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో జూన్ 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆలయ నవీకరణ జీర్ణోదరణ అష్ట బంధన మహా సంప్రోక్షణ కుంబాభిషేక మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో రెండవ రోజు విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్న శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి మంగళవారం సాయంత్రం ఆలయం చేరుకొని, వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కర్ణాటక కోలార్ జిల్లా గుట్టపల్లి వాస్తవులు అయినా వెంకటరమణాచార్యులు వారి బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మూడు రోజులు ఆలయాన్ని ఆలయ ఆవరణాన్ని పుష్పాలంకరణతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి స్వామీజీ కళాజ్యోతిలో సాయంత్రం 6:30 కు ప్రవచనము నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి

క్లస్టర్ ఇంచార్జి సాలంకి హనుమంతరావు

కదిరి,జూన్22.అక్షర టైమ్స్:– ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటరు భాగస్వాములు కావాలని కదిరి నియోజకవర్గ బూత్ నెంబర్ 90, 91, 92ల క్లస్టర్ ఇంచార్జ్ సాలంకి హనుమంతరావు కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తూ, వాటిని సక్రమంగా పూర్తి చేసి బీఎల్ఓలకు తిరిగి అందించాలని సూచించారు. బీఎల్ఓ అందించిన ఫారంలో ప్రతి ఓటరు వివరాలను నమోదు చేసి, ఫోటో అతికించి సమర్పిస్తే వాటిని ఆన్లైన్లో ఓటరు కార్డు వివరాలతో అనుసంధానం చేస్తారని వివరించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేందుకు చేపడుతున్న ఈ ప్రక్రియలో ప్రజలంతా సహకరించాలని, తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు అవసరమైన వివరాలను అందించాలని హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు రఘునాథ్‌రెడ్డి, పుల్లయ్య, మంజు తదితరులు పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

మహాశాంతి ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాలు మరియు ఎన్డీఏ ప్రభుత్వ విజయోత్సవ సభలో పాల్గొననున్న మంత్రి

కేంద్రంలో 12 ఏళ్లు, ఏపీలో 2 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వాల విజయోత్సవ సభకు హాజరుకానున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:– రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, జూన్ 24 మరియు 25 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ పర్యటనలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు రాజకీయ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు పేర్కొంది. జూన్ 24 (బుధవారం) నాడు నిర్వహించబడనున్న మహాశాంతి ప్రతిష్ఠ మరియు కుంభాభిషేక మహోత్సవాల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ దివ్య మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగనుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. ధార్మిక, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొంది. అనంతరం జూన్ 25 (గురువారం) ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని సిఎన్ని (జఛీదీ) కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 12 ఏళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో 2 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వాల విజయోత్సవ సభ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ఈ సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలు మరియు భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వివరించనున్నట్లు కార్యాలయం తెలిపింది. దేశ అభివృద్ధి, రాష్ట్ర పురోగతి మరియు ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని ఈ సభలో ప్రస్తావించనున్నట్లు పేర్కొంది. ఈ రెండు రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక సేవ, ప్రజా సేవ మరియు అభివృద్ధి సంకల్పంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది.

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రెడ్డప్ప

గంజాయి వినియోగం, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తాం..

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:– ధర్మవరం పట్టణంలో గంజాయి వినియోగం పై కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, గంజాయిని వినియోగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. వారు మాట్లాడుతూ పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్న నేపథ్యంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు. పట్టణంలో గంజాయి వినియోగం మరియు ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. గంజాయి సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు పోలీసుల వద్ద ప్రత్యేక టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆ కిట్ల ద్వారా మూత్ర నమూనాలను పరీక్షించి, సంబంధిత వ్యక్తి గంజాయి సేవించాడా లేదా అనే విషయాన్ని నిర్ధారించవచ్చని తెలిపారు. అదేవిధంగా, దుర్గమ్మ దేవాలయం పరిసర ప్రాంతం, తిక్కస్వామి ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవించి అల్లర్లు సృష్టించడం, అక్కడికి వచ్చే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు అందాయని వారువెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా, చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా, వారి మీద చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట అమలులో ఎలాంటి రాజీ ఉండదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వారు స్పష్టం చేశారు.

పోస్ట్ ఆఫీస్ ముందు ఉన్న వ్యర్థదార్థాలను తొలగించండి : తపాలా ఉద్యోగుల ఆవేదన

విద్యార్థులు ముసలి వాళ్లు చిన్నపిల్లలు రోడ్డున పోవాలంటే దుర్వాసన వెదజల్లుతోంది

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:– పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన తపాలా కార్యాలయం ముందు బాగాన విపరీతమైన చెత్తాచెదారం వేస్తున్నారని వాటిని మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించాలని తపాలా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తపాలా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించలేకపోతున్నారని, ఆ వాసన భరించలేకపోతున్నారని వారు బాధను వ్యక్తం చేశారు. అంతేకాకుండా చెత్త ఎత్తిన తర్వాత గాలికి ఎగిరి కార్యాలయంలోనికి వస్తున్నదని, దీంతో దుర్వాసన మరింత ఎక్కువ అవుతుందని తెలిపారు. కావున ఆ చెత్తను అక్కడినుండి వేయకుండా వేరే చోటుకు కేటాయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ కి వచ్చి ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మానవతా దృక్పథంతో మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ఈ చెత్తా చెదారం సమస్య రోజురోజుకు అధికమవుతుందని, ప్రజలతోపాటు తపాలా ఉద్యోగులు కూడా అనారోగ్యానికి గురవుతున్నారని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు చెత్త వేయకుండా తగిన చర్యలు చేపట్టి ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

అతి చిన్న వయసులో బ్లాక్ బెల్ట్ సాధించిన సాయి సంయుక్త

తాడిపత్రి,జూన్22.అక్షర టైమ్స్:– తాడిపత్రి పట్టణంలోని అయ్యాన్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్న క్రీడాకారిణి సాయి సంయుక్త అతి చిన్న వయసులోనే తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. గత రెండేళ్లుగా క్రమశిక్షణతో శిక్షణ పొందుతున్న చిన్నారి, వివిధ రాష్ట్రస్థాయి పోటీలలో పతకాలు సాధిస్తూ తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సామాజిక సేవకురాలు, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగ రాగిణి చేతుల మీదుగా సాయి సంయుక్తకు బ్లాక్ బెల్ట్‌తో పాటు సర్టిఫికేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా భూమా నాగ రాగిణి మాట్లాడుతూ, “చిన్న వయసులోనే క్రీడల్లో రాణిస్తూ బ్లాక్ బెల్ట్ సాధించడం గొప్ప విషయం అన్నారు.సాయి సంయుక్తలాంటి చిన్నారులు నేటి తరానికి ఆదర్శం. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఆమె నిరూపించింది” అని అన్నారు. అకాడమీ కోచ్‌లు, నిర్వాహకులు, తల్లిదండ్రులు క్రీడాభిమానులు సాయి సంయుక్తను అభినందించి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. “మొబైల్‌కు కాదు... మైదానానికి సమయం కేటాయిస్తేనే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, విజేత లక్షణాలు పెరుగుతాయి” అని సాయి సంయుక్త విజయం మరోసారి చాటిచెప్పింది.

క్యూ ఆర్ కోడ్ తో యూపీఐ ద్వారా కరెంటు బిల్లును సులభంగా చెల్లించగలరు : ట్రాన్స్కో ఏఈ

పామిడి,జూన్22.అక్షర టైమ్స్:– ఈనెల విద్యుత్ వినియోగదారులకు ఇచ్చిన కరెంటు బిల్లు నందు క్యూఆర్ కోడ్ ను మీ యొక్క యూపీఐ అంటే (ఫోన్ పే, గూగుల్ పే,ఫేటియం) ద్వారా స్కాన్ చేసి లబ్ధిదారులు వారి కరెంట్ బిల్లును సులభముగా చెల్లించవచ్చని మండల విద్యుత్ శాఖ అధికారి మధుసూదనరావు (ఎఇ) ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ యొక్క కరెంటు బిల్లును జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రథమ వర్ధంతి సందర్భంగా సత్య యోగా సాధక బాలికల అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

శింగనమల,జూన్22.అక్షర టైమ్స్:– శింగనమల మండలము పెరవలి గ్రామం కి చెందిన గ్రామ సహాయ అధికారి వీఆర్ఏ 22-06-2025 అనారోగ్యంతో మరణించడం జరిగింది అందుకు ఆయన వర్ధంతి సందర్భంగా ఆత్మకు శాంతి కలగాలని నార్పల యందు సత్య యోగ బాలికల అనే అనాధాశ్రమంలో 40 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో ఆయన కుమారులు కోడళ్ళు మరియు మనమల్లు మనవరాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్న కుమారుడు దండు రామాంజనేయులు ఇద్దరు పిల్లలకు స్కూల్ ఫీజు కడతానని రామాంజనేయులు పేర్కొన్నారు ఆయన నాలుగవ కుమారుడు శివ జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో వంద మంది పిల్లలకి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

అద్భుతంగా నాట్యరంగములో ప్రావీణ్యం కనపరుస్తున్న చిన్నారులు బేబీ అమృత,బేబీ మనుశ్రీ

కళ్యాణదుర్గం,జూన్22.అక్షర టైమ్స్:– కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన చిన్నారుల అద్భుతమైన నాట్య కళను నాట్య రంగములో ప్రదర్శిస్తున్నారు ఈ చిన్నారులు అమృత,మనుశ్రీ, వీరిద్దరూ కళ్యాణదుర్గం చెందిన విద్యార్థులు అమృత అనే బాలిక వృత్తిపరంగా ఉపాధ్యాయులుగా పని చేస్తున్నా సతీష్ కుమార్ ఎర్రంపల్లి గ్రామంలో పనిచేస్తున్నారు అందరికి ఆప్తుడు తెలిసిన వ్యక్తి, మరొక చిన్నారి మనుశ్రీ కూడ తండ్రి పోలీస్ శాఖలో పనిచేస్తున్నారు, ఈ చిన్నారుల ఇద్దరు ఇటీవల జరిగిన శిరీ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరిగిన నాట్య ప్రదర్శనలో విరీరువురు కలసి మైలా నాట్య గురువు మరియు చిన్నారుల శిష్యులతో కలసి మైలా నాట్య కళాక్షేత్రం తరుపున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం నృత్య ప్రదర్శన కనపరచడం జరిగినది, ఈ కార్యక్రమంలో చిన్నారుల గురువులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు, చిన్నారులను అభినందించారు.

సూపర్ స్పెషాలిటీ వద్ద కారులో మంటలు

షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన అగ్నికీలలు

తృటిలో తప్పిన ప్రమాదం

అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది

పుట్టపర్తి,జూన్22.అక్షర టైమ్స్:- పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద సోమవారం ఉదయం పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఆసుపత్రి ఆవరణలో నిలిపిన కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు ఎగసిపడటంతో అక్కడ ఉన్నవారిలో ఆందోళన నెలకొంది. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అధికారుల వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ ప్రాంతం నుంచి వైద్య సేవల కోసం కుటుంబ సభ్యులు రాత్రంతా ప్రయాణించి పుట్టపర్తికి చేరుకున్నారు. అనంతరం కారును ఆసుపత్రి వద్ద నిలిపిన కొద్దిసేపటికే వాహనంలో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగినట్లు గుర్తించారు. మంటలు వేగంగా వ్యాపించడంతో వాహనం నుంచి దట్టమైన పొగలు వెలువడగా, ఆసుపత్రి వద్ద కొంతసేపు కలకలం రేగింది.అయితే అగ్నిమాపక సిబ్బంది సమయానికి చేరుకుని చర్యలు చేపట్టడంతో మంటలు ఇతర వాహనాలకు లేదా పరిసర ప్రాంతాలకు వ్యాపించకుండా అడ్డుకున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన జరిగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

కుల రాజకీయాలను ప్రోత్సహించడం దురదృష్టకరం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:- కుల రాజకీయాలను ప్రోత్సహించడం దురదృష్టకరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి , ఆ పార్టీ నాయకులు కుల రాజకీయాలను ప్రోత్సహించడం సరికాదు అన్నారు.జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కులాలను కలిపే నాయకుడని, ఆయనను ఒకే కులానికి పరిమితం చేయాలని చేసే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని అన్నారు. పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజల నాయకుడని స్పష్టం చేశారు. గతంలో కుల రాజకీయాలకు పాల్పడిన కారణంగానే వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, అయినప్పటికీ ఆ పార్టీ నాయకత్వానికి ఇప్పటికీ బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సవాల్ విసిరారు.అలాగే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి మరణానికి జగన్ మోహన్ రెడ్డినే కారణమని మీరే వ్యాఖ్యానించారని, ఇప్పుడు అదే జగన్ రెడ్డికి మద్దతుగా మాట్లాడటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక సమైక్యత మరియు అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు.

డ్రగ్స్ ఉపయోగం విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుంది: ఎక్సైజ్ సీఐ చంద్రమణి

ధర్మవరం,జూన్22.అక్షర టైమ్స్:- డ్రగ్స్ ఉపయోగం విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందని ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాయి కృపా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ సూచనలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో, భవిష్యత్తు ముద్దు అని తెలియజేసినారు, ఎన్ డి పి ఎస్ చట్టం, శిక్షలు, జరిమానాలు, గురించి, తెలియజేయడం జరిగింది అన్నారు.. అదే విధంగా డ్రగ్స్ వాడినట్లు రుజువు అయితే విదేశాలకు వెళ్లే వారి పాస్ పోర్ట్ ను రద్దు చేస్తారు అని తెలిపారు. ఉద్యోగావకాశాలు కోల్పోతారు అని,అదేవిధంగా విద్యార్థులపై ఒక్కసారి ఇలాంటి మాదక ద్రవ్యాల విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు అయితే మీ యొక్క భవిష్యత్తును మీరే సర్వ నాశనం చేసుకున్న వారు అవుతారు అని తెలిపారు. కావున విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండాలి అని,.మీ చుట్టూ పరిసర ప్రాంతంలో డ్రగ్స్ కి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు డైల్ చేయండి అని తెలిపారు. అలాగే రెహబిలిటేషన్ ప్రోగ్రామ్స్ గురించి తెలపడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ భాగవంత్ రెడ్డి, ధర్మవరం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వారం రోజుల్లోనే దివ్యాంగ బాలిక కుటుంబానికి ఇంటి పట్టా

కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చొరవతో సమస్య పరిష్కారం

పుట్టపర్తి,జూన్22.అక్షర టైమ్స్:- ప్రజల సమస్యల పరిష్కారంలో శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. పూర్తిగా అంగవైకల్యంతో బాధపడుతున్న ఓ బాలిక కుటుంబానికి అర్జీ సమర్పించిన కేవలం వారం రోజుల్లోనే ఇంటి పట్టా మంజూరు చేసి అధికారులు ఆదర్శంగా నిలిచారు.కొత్తచెరువు గ్రామానికి చెందిన వి.సాయి లీల, బి.మంజునాథ్ దంపతుల కుమార్తె వి.శిరీష తీవ్ర అంగవైకల్యంతో బాధపడుతోంది. ఈ నెల 15న నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాలికకు అంగవైకల్య పింఛన్ మంజూరు చేయాలని ఆమె తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న కలెక్టర్, వారికి సొంత ఇంటి స్థలం కూడా లేదని గుర్తించారు.బాలిక పరిస్థితిపై స్పందించిన కలెక్టర్ వెంటనే పింఛన్‌తో పాటు ఇంటి పట్టా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేశారు. ఫలితంగా వారం రోజుల్లోనే ఇంటి పట్టా మంజూరై సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ సమస్యను ఇంత త్వరగా పరిష్కరించినందుకు బాలిక తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

జీతాలు ఫుల్ విధులు నిల్

పెద్దాసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల విధులపై కలెక్టర్ కి ఫిర్యాదు

ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు

మద్దులచెరువు మల్లి

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- అనంతపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి కలెక్టర్ కి ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మరదలు చెరువు మల్లీ వారు మాట్లాడుతూ.. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ సేవా నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ విధుల సమయాలలో పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండకుండా కేవలం బయోమెట్రిక్ వేసి కొద్దిసేపు మాత్రమేవిధులకు హాజరై అనంతరం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వ వైద్యులు ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు తమకు కేటాయించిన విధుల సమయాలలో ఆసుపత్రిలో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించవలసిన బాధ్యత కలిగిఉండాలని, అయితే వాస్తవ పరిస్థితుల్లో అనేకమంది వైద్యులు బయోమెట్రిక్ హాజరు నమోదు చేసిన తరువాత లేదా కొద్దిసేపు మాత్రమే ఆసుపత్రిలో ఉండి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిపోతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులు సరైన వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో సీనియర్ వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల జూనియర్ వైద్యులు మాత్రమే రోగులను చూసే పరిస్థితి ఏర్పడుతోంది. అనేక సందర్భాల్లో ఎమర్జెన్సీ కేసులలో సమయానికి సీనియర్ డాక్టర్ల వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రజల ప్రాణాలు పోయాయని ఈ అంశంపై

సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ కి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి యథాతథంగా కొనసాగుతోందని ఆయన వాపోయాడు ఈ అంశం పైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ డాక్టర్ల డ్యూటీ సమయాల్లోను బయటకువెళ్లే సిసి పుటేజ్ లను హాస్పిటల్లో ఉన్న సిసి ఫుటేజ్ లను పరిశీలించి విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తరఫున ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య తరఫున డిమాండ్ చేస్తూ లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, వెంకటేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో బాబు

లాభ, నష్టాల లెక్కలు వేయకుండా ఆర్టీసీని ప్రభుత్వంలోకి

విలీనం చేసిన ఘనత జగన్మోహన్ ది

ప్రభుత్వ వ్యవస్థను ప్రైవేటీకరణ చేస్తూ బినామిలకు దోచిపెట్టే

ఘనత చంద్రబాబు నాయుడు ది

వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

ఆర్టీసీ ప్రైవేటీకరణకు నిరసన వైయస్సార్ సీపీ ట్రేడ్

యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

అనంతపురం,జూన్22.అక్షర టైమ్స్:- ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో చంద్రబాబు అంటూ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి వైయస్సార్ సీపీ శ్రేణులతో కలిసి అనంతపురము లోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ.. గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆర్టీసీని ప్రభుత్వం లోకి విలీనం చేసి యాభై ఆరు వేల మంది ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులను చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సూపర్ సిక్స్ తో పాటు ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయకపోగా ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు, ఆలోచి దుర్మార్గపు ప్రయత్నాలను విరమించుకోవలన్నారు. వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పేదలకు,సామాన్యులకు అండగా, రాష్ట్ర రవాణా వ్యవస్థ కు వెన్నెముకలా ఉంటున్న ఆర్టీసీ ను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు తెరవెనుక తీవ్రమైన ప్రయత్నాలు జపుగుతున్నాయన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు లాభ నష్టాల లెక్కలు వేసుకోకుండా ఆర్టీసీను ప్రభుత్వం లో విలీనం చేసి వేలాది మంది కార్మికుల పక్షాన నిలబడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను తన బినామిలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తే కేవలం ఆర్టీసీ కార్మికులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు నష్టపోతారన్నారు. ప్రైవేటీకరణను విరమించకపోతే వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని చెప్పారు. వైయస్సార్ సీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..



చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి మూడు లక్షల యాభైవేల మంది కార్మికులను రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పల్లెలకు, పట్టణాలకు మధ్య అనుసంధానంగా పట్టుకొమ్మల్లా ఉన్న ఆర్టీసీని నష్టాల్లో ఉన్నట్టు సాకు చూపుతూ ప్రైవేటీకరణ చేయడానికి చూస్తున్నారన్నారు. ప్రజకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుసేన్ పీర, ట్రెడ్ యూనియన్ నగర అధ్యక్షులు మార్కెట్ ఖాజా, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, నాయకులు సంపంగి రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, గజ్జల నాగేష్, నిజాం, ప్రకాష్, సాకే చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, కుళ్లాయప్ప, సతీష్, అనిల్ గౌడ్, మహమ్మద్ హుసేన్, వెంకటేష్, శ్రీనివాస్ నాయక్, రామంజి, సంగమేష్, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రవి కుమార్, సాకే రామాంజనేయులు, మన్సూర్, మణికంఠ, తేజ, ఆటో వెంకీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

తాడిపత్రిలో యూరియా కొరతపై రైతు సంఘం ఆందోళన

రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువుల

సరఫరా చేయాలని డిమాండ్

సమస్య పరిష్కారం కాకపోతే

ఉద్యమానికి హెచ్చరిక

తాడిపత్రి మండల ఆంధ్రప్రదేశ్ రైతు

సంఘం నాయకులు

తాడిపత్రి/టౌన్,జూన్22.అక్షర టైమ్స్:- ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా, ఇతర రసాయన ఎరువులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి మండల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నందు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ



సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో కంది, వేరుశనగతో పాటు ఇతర పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. ఇప్పటికే వాతావరణ పరిస్థితుల ప్రభావంతో నష్టపోయిన రైతులు, ఇప్పుడు ఎరువుల కొరతతో మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అత్యవసరంగా రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎరువులను అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు సేవా కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు తగినంత నిల్వ ఉంచాలని కోరారు. అన్ని పంటలకు ఉచిత పంటల భీమా అమలు చేసి రైతులకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జి. రాజారాంరెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యురాలు శిరీష, జిల్లా కమిటీ సభ్యుడు జయశంకర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ రెడ్డి పేరే పెట్టాలె..

‘గోదావరి నీళ్లను చూసేంతవరకు నిద్రాహారాలు మానేస్తా’ ఇది కేవలం రాజకీయ నినాదం కాదుబీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువు కాటకంలో చిక్కుకున్న లక్షలాది ప్రజల పక్షాన మాజీ ఎంపీ భీంరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్.రెడ్డి) బలిదానానికి సిద్ధమై చేసిన దీక్ష. ఆయన గుండెల్లో నిప్పులా రగిలిన ఆ పోరాట జ్వాల, ఈరోజు రాజకీయ పన్నాగాల ముందు మసకబారుతుండటం చరిత్రకు సిగ్గుచేటు. బి.ఎన్.రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన ప్రజా జీవితంలో నిబద్ధతకు ఒక పాఠ్యపుస్తకం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా మొదలుపెట్టి, నాగారం ఎమ్మెల్యేగా, ఆ తర్వాత మూడుసార్లు (మొత్తం 17 ఏండ్లు) మిర్యాలగూడ ఎంపీగా పనిచేసిన ఆయన ప్రస్థానం సేవకు, పోరాటానికి అంకితం చేయబడింది. తొలి దశ తెలంగాణ ఉద్యమ ప్రభంజనంలోనూ నిలిచి, గెలిచి తనదైన ముద్ర వేసుకున్నారు. తరిమెల నాగిరెడ్డి సభాపక్ష నాయకుడిగా రాజీనామా చేసిన వేళ ఆ పాత్రను భుజాన వేసుకొని ఆయన చేసిన కృషి.. నిజాయితీకి రాజీ లేదని నిరూపించింది. పదవులు తాత్కాలికమని, ప్రజా సమస్యల పరిష్కారాలు శాశ్వతమని నమ్మిన ఆయన.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) రెండో దశ ద్వారా 4.40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలనే లక్ష్యాన్ని తన జీవిత పరమావధిగా పెట్టుకున్నారు. పోరాటానికి ప్రామాణికం: నీటి కోసం నెరపిన ప్రజాపోరాటాలు, రాసిన ప్రతిపాదనలు, పత్రాల్లో దాగిన వేదన గోదావరి జలాల సాధనలో ఆయన చేసిన పోరాటం కేవలం సభల్లో మాట్లాడిన మాటలు కాదు, అది అధికారిక పత్రాల్లో, లెక్కల్లో నిక్షిప్తమై ఉంది. ముఖ్యంగా అందులో ఒకదాన్ని పరిశీలిస్తే, 2001 మార్చి 15న నాటి కేంద్రమంత్రి ఎం.వెంకయ్య నాయుడుకి రాసిన లేఖ ఆయన కృషికి తిరుగులేని ఆధారం. 1996లోనే పునాది వేసినా, పనులు మాత్రం 63వ కిలోమీటర్ వద్దే ఆగిపోయాయని, కేంద్ర జల కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఉన్నా, సాంకేతిక అంశాల సాకుతో కావాలనే అధికారులు ఆలస్యం చేస్తున్నారని ఈ లేఖలో ఆయన తన వేదనను వెళ్లగక్కారు. ‘గట్టిగా పట్టుబట్టి, దీనికి ఒక తుది రూపం ఇవ్వండి’ అంటూ కేంద్ర జోక్యాన్ని కోరిన ఆయన ఆర్తి, ఆ కరువు నేల పట్ల ఆయనకున్న అనుబంధానికి అద్దం పడుతుంది. ‘గోదావరి నీళ్లు చూసి తీరుతా’ అంటూ దృఢ సంకల్పాన్ని చాటారు. గోదావరి జలాలను ‘మా హక్కు’గా సాధించుకునేందుకు ప్రభుత్వంతో, అధికారులతో, అడ్డుపడిన ప్రతి రాజకీయ శక్తితో ఆయన తిరుగులేని పోరాటం చేశారు. ఇటువంటి పోరాటం, త్యాగం చేసిన యోధుడి పేరును పక్కన పెట్టడం చరిత్రకు, ప్రజాస్వామ్యానికి చేసే ద్రోహమే. చరిత్రను తుడిచేస్తున్న రాజకీయ పరాకాష్ఠ: బి.ఎన్.రెడ్డి నిస్వార్థ సేవ, అలసట లేని పోరాట ఫలితాలను అనుభవిస్తున్న నేటి పాలకులు%౯% ఆ ఫలాన్ని అందించిన ప్రదాత పేరునే తుడిచిపెట్టాలని చూడటం అత్యంత శోచనీయం. గోదావరి జలాలు రావాలంటే బీఎన్‌రెడ్డికే ఓటు వేయాలని గోడల మీద ఉన్న నినాదాలను చదివానని కేసీఆర్ తిరుమలగిరి సభలో ప్రస్తావించారు. ఈ ప్రాంతమంతా పోరాటాల గడ్డ, ఈ ప్రాంతానికి నీళ్లు రావాలని భీం రెడ్డి తపించారని కేసీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీరాంసాగర్ రెండో దశ నుంచి నల్లగొండకు కేసీఆర్ నీళ్లు వదిలిన ఘటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉన్నది. చరిత్ర తెలుసుకోకుండా, కేవలం కార్యకర్తల కరతాళ ధ్వనుల కోసం, అధికారిక పార్టీ మనుగడ కోసం ప్రకటనలు చేస్తూ, చరిత్రను వక్రీకరించడం తెలంగాణ ముఖ్యమంత్రికి తగదు. దశాబ్ద కాలం పాటు ఎమ్మెల్యేగా, పదిహేడేండ్ల పాటు ఎంపీగా ప్రజల కష్టాలు తీర్చేందుకు అంకితమైన ఒక త్యాగమూర్తికి ఇంతకుమించిన అన్యాయం, ఆయన అభిమానులకు అవమానభారం ఇంకొకటి ఉండబోదు. న్యాయాన్ని నిలబెట్టండి: గోదావరి జలాల కోసం బి.ఎన్. రెడ్డి చేసిన పోరాటాన్ని, ఆయన గుండె కదలికను గౌరవించడం నేటి ప్రభుత్వ నైతిక బాధ్యత. ఈ నేలకు నీళ్లు అందించడానికి ఆయన చేసిన ప్రతి శ్వాస, ప్రతి అడుగూ నేడు మనకు రుణపడి ఉన్నాయి. ఆయన చూపిన మార్గాన్ని, ఆయన చేసిన కృషిని గౌరవించాలంటే%౯% గోదావరి జలాల సాధనకు అసలు కారకులైన, నిజమైన ప్రదాత అయిన భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు మాత్రమే దీనికి సరైనది. చరిత్రను వక్రీకరించే ఎలాంటి అనైతిక ప్రకటనైనా తక్షణమే ఉపసంహరించుకోవాలి. సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యుడైన ఆ మహనీయుడి నిజమైన చరిత్రను గౌరవించి, న్యాయాన్ని నిలబెట్టాలని కోరుకుందాం. నీళ్ల కోసం నిప్పులా పోరాడిన మహనీయుడు బి.ఎన్. రెడ్డి ఆత్మకు శాంతి కలిగించాల్సిన, గౌరవాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఈ సమాజంపైనే ఉన్నది. ఈ పాలకులు జీవోల ద్వారా పేరు కట్టి పెట్టాలని చూస్తున్నారు .